కర్నూలు | నంద్యాల వార్త

25 ఫిబ్రవరి , 2025 మంగళవారం పేజీలు 4

గవర్నర్‌కు మంత్రులతో కలిసి.. స్వాగతం పలికిన మంత్రి బిసి

నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి

భ్రమరాంబ, మల్లికార్జునస్వామిల దర్శనార్థం సోమవారం శ్రీశైలం చేరుకున్న ఎపి గవర్నర్ అబ్దుల్‌నజీర్‌కు సహచరమంత్రులు ఆనంరామ నారాయణరెడ్డి, ఎన్ఎండి.ఫరూక్‌లతో కలిసి రోడ్డు, భవనాలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దన్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా శ్రీశైలంలో శివరా త్రిని పురస్కరించుకుని మల్లికార్జునస్వామి, భ్రమరాంబ అమ్మవార్ల బ్రహ్మోత్సవాల్లో గవర్నర్ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి, జిల్లా కలెక్టరు రాజకుమారిగణియా, కర్నూలు జిల్లా ఎస్‌పి విశ్రాంత్‌పాటిల్, జాయింటుకలెక్టరు విష్ణుచరణ్,తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న.. ఏపి గవర్నర్ దంపతులు



శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి24, ప్రభాతవార్త శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభోవోపేతంగా జరుగుతున్న నేపథ్యంలో ఏపి గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు సోమవవారం నాడు విజయవాడ నుండి హెలిక్యాప్టర్‌లో సుండిపెంటకు చేరుకున్నారు. అక్కడ ఏపి మంత్రులు ఆనంరామనారాయణారెడ్డి, ఎన్.ఎం.డి ఫరూక్,బిసి జనార్దన్‌రెడ్డి,శ్రీశైలం ఏమ్మేల్య్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నంద్యాల జిల్లా కలేక్టర్ రాజకుమారి గణియా,ఎస్పి విక్రాంత్ పాటిల్,జాయింటు కలేక్టర్ సి.విష్ణుచరణ్‌లు సంయుక్తంగా పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం సుండిపెంట నుండి రోడ్డు మార్గంన వాహనంలో బయలుదేరి శ్రీశైలంలోని భ్రమరాంబా అతిధి గృహం వద్దకు చేరుకున్నారు.అక్కడ పోలిస్ గౌరవ వందనం స్వీకరించారు.తదనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు.ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వారికి మంత్రులు,శ్రీశైలం ఏమ్మేల్ య, కలేక్టర్,జేసి, శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహాణాధికారి ఎం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేదాశీర్వాచనములు వల్లించగా, అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు.తదుపరి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

బియ్యం దొంగలకు..అధికారుల అండ..!



- అమ్ముతున్న డీలర్లకు.. కొంటున్న డాన్ లకు రక్షణ
- కేవలం అక్రమ రవాణా పైనే కేసులు
- దొరికిన బియ్యం పై సమగ్ర విచారణ నాస్తి
- పూర్తి వివరాలు తెలిసినా తెలియనట్లు గప్.. చుప్
- అధికారులకు మామూళ్లు అంటూ విమర్శలు



రేషన్ బియ్యం అక్రమంగా.. అమ్మేది ఎవరు.. కొనేది ఎవరు.. అనే విషయంపై కేసులు ఉండవు. కేవలం అక్రమ రవాణా చేసే వ్యక్తులపైన.. వాహనాల పైన.. మాత్రమే కేసులు ఉంటాయి. మరి ఆ బియ్యం అడ్డదారిలో అమ్మిన అసలు డీలర్ ఎవరు.. కొంటున్న అసలు డాన్ ఎవరు... అనే విషయం బహిరంగ రహస్యమే. కానీ వారిపై ఎక్కడా ఎలాంటి కేసులు ఉండవు.. రికార్డులు ఉండవు.. అదే మరి అధికారులకు బియ్యం డాన్ లపై ఉన్న ప్రేమకు నిదర్శనం.

కర్నూలు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కర్నూలు జిల్లాలో రేషన్ బియ్యం అడ్డదారిలో అమ్ముకునే దొంగలు రోజురోజుకు శృతి మించి పోతున్నారు. స్టోర్ కు రేషన్ రాగానే అందులో చాలా వరకు అడ్డదారిలో అమ్ముకుంటున్నారు. లెక్కల్లో మాత్రం నూటికి నూరు శాతం లబ్ధిదారులకు ఇచ్చినట్లు చూపిస్తున్నారు. ఇదంతా ఓ రకం మాయాజాలం. లబ్ధిదారులకు కిలో బియ్యానికి ఎనిమిది నుంచి పది రూపాయలు ఇస్తూ బియ్యాన్ని అక్కడికక్కడే కొంటున్నారు. స్టోర్ కు రాని వారి కి కూడా బియ్యం ఇస్తున్నట్లు మాయ చేస్తున్నారు. ఇక ఇంటింటికి వెళ్లి బియ్యం డోర్ డెలివరీ చేసే వాహనాల ఆపరేటర్లు పెద్ద ఎత్తున బియ్యం పక్కదారి పట్టిస్తున్నారు. ఇలా ప్రభుత్వ పథకానికి తూట్లు పొడుస్తూ అక్రమార్కులు అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. అందుకు సాక్షమే తరచుగా అక్రమ రవాణాల్లో పట్టుబడుతున్న రేషన్ బియ్యం. ఈ వ్యవహారాన్ని అరికట్టాల్సిన అధికారులు సదరు అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారనడంలో సందేహం లేదు. అది ఎలాగా అంటే కర్నూలు జిల్లాలో తరచుగా బియ్యం అక్రమ రవాణా చేసే వాహనాలు పట్టుబడుతూనే ఉన్నాయి. వాటిపై విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు, ఎప్పుడో ఒకసారి సివిల్ సప్లై అధికారులు దాడులు చేస్తున్నారు. మరి వ్యవహారంలో కేసులు ఎవరిమీద పెడుతున్నారు. ఎవరికి ఫైన్ వేస్తున్నారు. కోర్టు ముందు ఎవరిని దోషులుగా చూపిస్తున్నారు.. అనేదే ప్రధాన అంశం. గత ఐదు సంవత్సరాలుగా కర్నూలు జిల్లాలో రేషన్ బియ్యం తరలింపు పై చాలా కేసులో నమోదు అయ్యాయి. ఆయా కేసులలో రేషన్ తరలిస్తున్న వాహనంపై, వాహన యజమాని, డ్రైవర్ పై మాత్రమే కేసులు నమోదు చేశారు. ఇక వాహనాన్ని సీజ్ చేస్తున్నారు. ఇంతటితో తమ పని అయిపోయిందని జేబులు నింపుకుంటున్నారు. పని అయిపోతే జేబులో నింపుకోవడం ఏమిటి అని ఆశ్చర్యం కలుగుతుంది. కానీ అక్షరాల బియ్యం పట్టుకుని కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశాక అసలు వ్యాపారం మొదలవుతుంది. పోలీస్ శాఖలో గాని, ప్రభుత్వ విభాగాల్లో గాని ఒక అవినీతి, అక్రమానికి సంబంధించి కేసుకు సంబంధించిన పూర్వపరాలపై విచారణ చేస్తారు. విచారణలో అసలు మూలం ఎక్కడుందో కనిపెట్టి, ఆ కీలక వ్యక్తులను కేసులో చూపిస్తారు. కానీ బియ్యం అక్రమ రవాణా కేసుల్లో మాత్రం కీలక వ్యక్తులకు అధికారులు అండగా ఉంటూ పబ్బం గడుపుకుంటున్నారు. అంటే ఒక వాహనంలో వంద క్వింటాలు బియ్యం పట్టుబడితే.. వాహనాన్ని సిజ్ చేస్తున్నారు. వాహనం యజమాని తో పాటు వాహనంలో ఉన్న వ్యక్తులపై కేసులు నమోదు చేస్తున్నారు. ఆ బియ్యం ఎక్కడ నుంచి వచ్చాయి. ఏ రేషన్ షాప్ డీలర్ నుంచి వచ్చాయి. ఏ ఆపరేటర్ నుంచి వచ్చాయి అనే విషయంపై విచారణ చేయడం లేదు. సాధారణంగా ఒక దొంగ దొరికితే తన సొమ్ము ఎక్కడి నుంచి తెచ్చాడో చెప్పే వరకు పోలీసులకు తట్టీ తట్టీ అడుగుతారు. అదేవిధంగా సివిల్ సప్లై అధికారులు కూడా..

• వివరాలు 2లో

శ్రీశైలం మల్లన్న భక్తులకు ఉచిత లడ్డులు పంపిణీ..!

శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి24, ప్రభాతవార్త

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం నుండి శ్రీశైలం మల్లన్న భక్తులకు ఉచిత లడ్డు ప్రసాద వితరణ పంపిణీ ప్రారంబించడం జరిగింది.నీటుగు రోజులపాటు 27వ తేది వరకు ఈ ఉచిత లడ్డు ప్రసాద వితరణ కొనసాగించడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించు కునే ప్రతీ భక్తుడికి లడ్డు ప్రసాదం అందాలనే భావనతో ఈ ఉచిత ప్రసాద వితరణ చేయడం జరుగుతోంది.ఈ నెల 10వ తేదిన శ్రీశైలంలో జరిగిన సవవేశంలో మంత్రుల బృందం మహాశివరాత్రి ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది.ఈ సమావేశంలో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రెవిన్యూశాఖమంత్రి అనగాని సత్యప్రసాద్,హోంశాఖ మంత్రి వి.అనిత,రోడ్లు భవనాల, పెట్టుబడులశాఖ మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి,స్థానిక ఏమ్మేల్య్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సమావేశంలో మహాశివరాత్రి పర్వదినాలలో నాలుగు రోజులపాటు శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే ప్రతీ భక్తుడికి ఉచిత లడ్డు ప్రసాదాన్ని అందజేయాలని మంత్రి ఆదేశించడం జరిగింది.తదనుగుణంగా ఈ రోజు నుండి ఉచిత లడ్డు ప్రసాద వితరణను ప్రారంభిచడం జరిగింది.ప్రధానాలయ పశ్చిమ ద్వారం గోపుర ద్వార వెలుపల భాగంలో మాడవీధిలో ప్రతీ భక్తుడికి ఈ ఉచిత లడ్డు ప్రసాదం అందజేయడం జరుగుతోంది.ఈ ప్రసాద వితరణ పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది.

పాతళగంగలో భక్తుల సౌకర్యాలపై కలేక్టర్ ఆరా...!

శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి24, ప్రభాతవార్త

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నాడు నంద్యాల సర్వోన్నతాధికారి రాజకుమారి గణియా, జెసి సి.విష్ణుచరణ్‌లు పాతళగంగలో దేవస్థానం వారు ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఆరా తీసారు.ఏపి టూరిజం రోఫ్‌వే ద్వారా పాతళగంగ వద్దకు చేరుకోని స్వయాన భక్తులతో ముఖాముఖి మాట్లాడారు.పాతళగంగలో భక్తులు స్నానం అచరిస్తున్న వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్యారికేడింగు ఏర్పాట్లను అధికారులను అడిగితెలుసుకున్నారు.భక్తుల భద్రతపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై మంత్రి ఆనం పరిశీలన

శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి24, ప్రభాతవార్త

శ్రీశైలక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఏపి దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీశైలం నియేజకవర్గం ఏమేల్య బుడ్డారాజశేఖర్‌రెడ్డి, శ్రీశైలందేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావులతో కలసి పరిశీలన చేసారు.భక్తులకు కల్పించిన సదుపాయలను,వారి యేగక్షేమాలను స్వయాన అడిగితెలుసుకున్నారు.చిన్న చిన్న పోరపాట్లు కూడా జరుగకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు.ఇరుముడిని సమర్పించే శివస్వాములకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చేయాలని ఆదేశించారు.అదే విధంగా భక్తుల అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు.భక్తులకు విశేష అనుభూతి కలిగేలా అన్ని ఏర్పాట్లు చేయుచున్నట్లు ఆయన హమీ ఇచ్చారు.

పుష్ప ప్రియుడికి.. పల్లకి సేవ..!

శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి24,ప్రభాతవార్త

మహాశివరాత్రిని పురస్కరించుకోని నవహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహించ బడుతున్న బ్రహ్మోత్సవాలు ఆరవరోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించ బడ్డాయి.అనంతరం లోక కల్యాణం కోసం జపాలు,పారాయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు,జపానుష్టానాలు,నిత్యహోమాలు,రుద్రహోమం,చండీహమం,కార్యక్రవాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించ బడ్డాయి.ఈసాయంకాలం ప్రదోషకాల పూజలు,జపానుష్టానాలు, రుద్రపారాయణలు హోమాలు జరిపించ బడ్డాయి.

పుష్పపల్లకీసేవ: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పుష్పపల్లకీసేవ జరిపించబడింది. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి.తదుపరి పుష్ప పల్లకీ మేళతాళాలతో శ్రీస్వామిఅమ్మవార్లను తోడ్కొని వచ్చి వివిధ పష్పాలతో అలంకరించబడిన పుష్పపల్లకీలో ఊరేగింపు చేయడం జరిగింది.కాగా ఈ విశేష సేవలో ఎర్రబంతి,పుసుపు బంతి,తెల్లచేమంతి, నందివర్ధనం, గరుడవర్ధనం మొదలైన పలు రకాల పుష్పాలను వినియేగించడం జరిగింది. పురాణాలలో శ్రీశైల మల్లికార్జునస్వామివారు పుష్పప్రియుడని చెప్పబడింది.ఈ కారణంగానే ఆయా కైంకర్యాలన్నీ శ్రీస్వామివారికి పరిపూర్ణంగా అర్పింపజేయాలనే భావనతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోనూ,దసర మహోత్సవాలలోనూ ఈ పుష్పపల్లకీ సేవ నిర్వహించడం జరుగుతోంది.

పిజిఆర్ఎస్ అంశంపై సమీక్షించుకోండి

: అర్జీలలో పెండింగ్ లో ఉన్న ఆడిట్ లను 3 రోజులలో పూర్తి చేయండి

: అర్జీలను తప్పకుండా ఆన్లైన్ పోర్టల్ లో డేట్ ఎంట్రీ చేయాలి..: జిల్లా కలెక్టర్

కర్నూలు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : పిజిఆర్ఎస్ అంశంపై డివిజన్ లెవెల్ స్థాయిలో వారానికి రెండుసార్లు సమీక్షలు నిర్వహించుకున్నట్లయితే అర్జిల డిస్పోసల్ లో నాణ్యత మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదోని సబ్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు... సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విన్నతులను స్వీకరించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని పలు మార్లు చెప్పినప్పటికీ కూడా ఇంకా ఏట్ టూ వ్యూ లో చూడని అర్జీల కేసుల సంఖ్య ఉండడం ఏంటని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. అర్జీలు వచ్చి 14, 15 రోజులు అవుతున్నప్పటికీ ఇంకా వాటిని చూడకపోవడం ఏంటని, ఇంత నిర్లక్ష్యయ ధోరణితో ఉండడం ఏంటని , ఈ విధంగా ఉంటే బాధ్యతతో విధులు ఇలా నిర్వహిస్తారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు... తహసిల్దార్ దేవనకొండ కు 7 అర్జీలు వచ్చి 14 రోజులు అవుతున్నాయని, జిల్లా మైనారిటీ అధికారి, కర్నూలు కు 3 అర్జీలు వచ్చి 7 రోజులు అవుతున్నాయని, తహసిల్దార్, హోళగుంద కు 2 అర్జీలు వచ్చి 13 రోజులు అవుతున్నాయని, తహసిల్దార్, కల్లూరు కు 2 అర్జీలు వచ్చి 15 రోజులు అవుతున్నాయని, ఉద్యాన శాఖ అధికారి, పత్తికొండ కు 1 అర్జీ వచ్చి 14 రోజులు అవుతున్నాయని , మండల విద్యాశాఖ అధికారి, ఎమ్మిగనూరు కు 1 అర్జీ వచ్చి 14 రోజులు అవుతున్నాయని , వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, ఆదోని కు 1 అర్జీ వచ్చి 7 రోజులు అవుతున్నప్పటికీ కనీసం అర్జీలు వచ్చి 15 రోజులు అవుతున్న వాటిని చూసే దానికి కూడా సమయం లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీస్ లు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు... అదే విధంగా ఎవరైనా అధికారుల పేర్లు 3 సార్లకు మించి ఏట్ టూ వ్యూ కేసులలో వస్తే సంబంధిత వారికి ఛార్జ్ మెమో లు జారీ చేయాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. డివిజన్ లెవెల్ స్థాయిలో వారానికి రెండుసార్లు పిజిఆర్ఎస్ అంశంపై సమీక్షలు నిర్వహించుకోవాలని అందుకు సంబంధించిన నివేదికలు కూడా తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు... పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలలో పరిష్కారం చేసిన వాటిని ఆడిట్ చేయడంలో కర్నూల్ డివిజన్లో 1731 పెండింగ్ లో ఉన్నాయని, ఆదోని డివిజన్లో 1075 పెండింగ్ లో ఉన్నాయని, పత్తికొండ డివిజన్ లో 730 పెండింగ్ లో ఉన్నాయన్నారు.. ఇందుకు సంబంధించి తహసీల్దార్లు, సర్వేయర్లతో సమీక్ష నిర్వహించుకుని 2,3 రోజులలో ఆడిట్ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. ఆడిట్ కి సంబంధించి సిఎంఓ కార్యాలయం ప్రతి వారం నివేదికలు పంపిస్తున్నారన్నారు..

శ్రీశ్రీశ్రీ హరిహర దేవాలయం నందు విగ్రహా ప్రతిష్ట

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః కల్లూరు 36వ వార్డు నందు వెలసిన శ్రీశ్రీశ్రీ హరిహర దేవాలయం (సున్నం గుడి) నందు గణపతి సుబ్రమణ్య నందీశ్వర, దక్షిణామూర్తి పార్వతీపరమేశ్వర ఆంజనేయస్వామి సముదాయం విగ్రహా ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, కర్నూలు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అక్కిమి హనుమంతరెడ్డి, పెదపాడు శ్రీదర్‌రెడ్డి, కల్లూరు మాజీ సింగిల్ విండో ప్రసిడెంట్ శివశంకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీశైలం వెళ్లే పాదయాత్రికుల సంఖ్య తగ్గుముఖం

: వాహనదారుల అధికంగా తరలి వెళ్తున్న భక్తాదులు

: పచ్చని అడవి మార్గంలో ఉరకలు వేసిన పాదయాత్రికులు

ఆత్మకూరు,ఫిబ్రవరి24, ప్రభాతవార్త: మహాశివరాత్రి పండుగను పురష్కరించుకునేందుకు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నల్లమల అటవీ మార్గంలో కుటుంబ సమేతంగా పాదయాత్రగా దండోపదండలుగా తరలివెళ్లారు. గత వారం రోజుల నుంచి శ్రీశైలంలో జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరయే శివస్వామి భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వెళ్తూనే ఉన్నారు. నేటి నుంచి పాదయాత్రగా వెళ్లే శివస్వాముల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఈనెల 26వతేదిన మహాశివరాత్రి పండు గను పురష్కరించుకునే మల్లికార్జున స్వామి, బ్రహ్మరాంభిక స్వామి వార్ల ఆశీస్సులతో భక్తాదులు తమ మొక్కులను తీర్చుకోనున్నారు. పచ్చని పంటపొలాల మద్యలో అడవి మార్గానికి పాదయాత్రగా తరలి వెళ్తూన్న నేపథ్యంలో శివభక్తులకు ఎక్కడా ఆటంకాలు లేకుండా అధికార యంత్రాంగం మౌళిక సదుపాయాలు కల్పించారు. ఉచిత అన్నదాన శిభిరాలు, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచి వైద్యశిభిరాలతో పాటు వివిద రకాల స్వచ్ఛంద సేవా నిర్వహకులు అనేక సేవా కార్యక్రమాలు చాటుకున్నారు. నేటి నుంచి శ్రీశైలంకు వాహనాల ద్వారా అత్యధిక సంఖ్యలో తరలి వెళ్తూన్నారు. పాదయాత్రికులు ఆత్మకూరు నుంచి నల్లమల అటవీ ప్రాంతంలో తగ్గుముఖం పట్టడంతో కాస్తా అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు. మహాశివరాత్రి పండుగను పురష్కరించుకునేందుకు కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల నుంచి అత్యదిక సంఖ్యలో దండోప దండలుగా శ్రీశైలం మల్లికార్జున స్వామివార్ల ఆశీస్సుల కోసం తరలి వెళ్లారు.

బియ్యం దొంగలకు.. అధికారుల అండ..!

(మొదటి పేజీ తరువాయి) :

ప్రశ్నిస్తారు. కానీ ఆ బియ్యం ఏ స్టోర్ నుంచి వచ్చాయి అనే విషయం కేసు రికార్డులలో చూపించరు. అక్రమ రవాణాకు సహకరించిన రేషన్ షాప్ డీలర్ పై కూడా కేసు నమోదు చేయాలి. కానీ అలా చేయడం లేదు. అక్రమ బియ్యం రవాణా కేసులలో ఇప్పటివరకు ఒక్క రేషన్ షాపును కూడా కేసులో పొందుపరచలేదు. ఇదిలా ఉంటే ఇక అక్రమ రవాణాలో పట్టుబడిన బియ్యం ఎవరు కొంటున్నారు. ఎక్కడికి వెళ్తున్నాయి. అనే విషయం కూడా విచారించాలి. ఆ బియ్యం కొనే డాన్ పై కూడా కేసు నమోదు చేయాలి. కానీ ఇప్పటివరకు ఇలాంటి వ్యవహారం జరిగిన దాఖలాలు లేవు. అంటే పోలీసులు కానీ ఇతర అధికారులు కానీ రేషన్ బియ్యం అక్రమ రవాణా పై మాత్రమే దృష్టి పెట్టారా.. ఆ రేషన్ బియ్యం ఏ రేషన్ షాప్ నుంచి వచ్చాయి అనే విషయంపై విచారణ చేయడం లేదా... అంతేగాక సదరు బియ్యాన్ని ఎవరు కొంటున్నారు అనే విషయంపై కూడా విచారణ చేపట్టడం లేదా... కచ్చితంగా అలాంటి విచారణ జరుగుతుంది. కానీ రికార్డులలో మాత్రం ఆ వివరాలు రాయడం లేదు. అంటే సదరు కీలక వ్యక్తులకు అధికారులు అండదండగా ఉంటూ తమ పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నా యి. అధికారులలో నిజాయితీ ఉంటే అక్రమ రవాణాలో పట్టుబడిన బియ్యం ఏ రేషన్ షాప్ నుంచి వచ్చేయో గుర్తించి సదరు స్టోర్ డీలర్ పై చర్యలు తీసుకోవడంతో పాటు రేషన్ షాపు డీలర్ షిప్ రద్దు చేయాలి. అప్పుడే ఈ అక్రమ రవాణాకు చెక్ పడుతుంది. అంతేగాక ఈ అక్రమ రేషన్ను కొంటున్న బడా వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేసి చట్టం పవర్ ఏంటో వారికి చూపిస్తే ... అప్పుడు ఈ అక్రమ దందాకు కొంతవరకు బ్రేక్ పడుతుంది. ఈ విషయాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సంబంధిత సివిల్ సప్లై అధికారులతో పాటు పోలీసులపై విచారణ జరిపితే ఆసక్తికర విషయాలు బయటకు వస్తాయని చర్చ జరుగుతుంది. అంతేగాక రేషన్ డీలర్లను బియ్యం డాన్ లను కాపాడుతున్నందుకు అధికారులకు మామూళ్లు ముడుతున్నట్లు బహిరంగ విమర్శలు వస్తున్నాయి. ఈ విమర్శలకు చెక్ చెప్పాలంటే అక్రమ రేషన్ రవాణాతోపాటు అందుకు సంబంధించిన కీలక వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఉంది.

వివరణ... జిల్లా పౌరసరఫరాల శాఖ డిడిని ప్రభాతవార్త వివరణ కోరగా... ఇప్పటివరకు పట్టుకున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా కేసులలో స్టోర్ డీలర్లకు సంబంధించి ఎలాంటి విచారణ చేయలేదన్నారు. అదేవిధంగా అక్రమంగా తరలించిన బియ్యాన్ని ఎవరికి అమ్ముతున్నారు అనే విషయంపై కూడా విచారణ చేపట్ట లేదన్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులకు మామూలు ఇస్తున్నారనే విషయాన్ని ఆయన ఖండించారు. అలాంటిదేమీ లేదని వివరణ ఇచ్చారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో మంచి ఆరోగ్యం

బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం దగ్గర సహజ సేంద్రియ ప్రకృతి వ్యవసాయం నుండి పండించిన స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్టాల్స్ నందు సహజ సిద్ధంగా పండించిన గోవాకు, మెంతి, ముల్లంగి, ఆకుకూరాలు, కూరగాయలు విక్రయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ స్టాల్స్ ఏర్పాటుచేసిన రైతులు మాట్లాడుతూ రసాయన ఎరువులతో పండించిన ఆహార పదార్థాలను కాకుండా సహజ సిద్ధంగా పండించిన ఉత్పత్తులను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రతిఒక్కరు తమ ఇంటి పెరట్లో వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె విశ్వనాథరెడ్డి, మోడల్ మేకర్ ఆదినారాయణ, యనకండ్ల గ్రామానికి చెందిన కమ్యూనిటీ రిసర్స్ పర్సనన్స్(ఐసీఆర్పీఎస్) దాట్ల జానకిరామ్, రామచంద్రారెడ్డి, నాగసుధా, సుధారాణి, డిజిటల్ మౌలాబి, సాంబశివుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనంత కళాశాలలో ఫేర్వెల్ డే

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: ఆళ్లగడ్డ అనంత విద్యాసంస్థల్లో సోమవారం జూనియర్ విద్యార్థులచే ఇంటర్ సీనియర్ విద్యార్థులకు విడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈసమావేశానికి అనంత విద్యాసంస్థల అధినేత అనంతరామసుబ్బారెడ్డి, కరస్పాండెంట్ అనంతరం విజయలక్ష్మీ ముఖ్య అతిథులుగా హాజరయి మాట్లాడుతూ ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. పరీక్షా కేంద్రాలకు నిర్ణిత సమాయానికి చేరుకొని అందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని వారు తెలిపారు. గత సంవత్సరం ఇంటర్లో పాస్ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శివస్వాములపై లాఠీచార్జీ అమానుషం

–విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్

కర్నూలు విద్య, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న శుభ సందర్భంలో మండల దీక్షతో ఎంతో పవిత్రంగా ఇరుముడి సమర్పించడానికి వచ్చిన శివస్వాములపై నిర్దాక్షిణ్యంగా లాఠీచార్జీ చేయించిన సంబంధిత పోలీస్ అధికారి, పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీశైల శివదీక్ష (అన్నదాన) కమిటీ విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందన్నారు. సోమవారం శివభక్త సేవాల సమితి ఆధ్వర్యంలో స్థానిక పాతబస్టాండ్ వద్ద గల శ్రీశైల సత్రం నుండి కొండారెడ్డి బురుజువరకు వందలాది శివస్వాములతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మాళిగి భాను ప్రకాష్ మాట్లాడుతూ శివస్వాములపై లాఠీచార్జీ చేయడం అమానుషం అన్నారు. సమితి అధ్యక్షులు గోవిందరాజులు మాట్లాడుతూ అన్యమతస్థులైన (ముస్లీం) వ్యాపారి హిందూ విధానాలపై ఎటువంటి నమ్మకం లేని సదరు వ్యాపారి వస్తువు కొనుగోలు కోసం వచ్చిన స్వామితో కొనుగోలుపై బేదాభిప్రాయం వస్తే శివస్వామి అన్న గౌరవం లేకుండా చెప్పడానికి రాయడానికి అలవికాని బూతులు తిడుతూ తనచెప్పుతో శివస్వామిపై నిర్దాక్షణ్యంగా దాడిచేయడంతో కోపోద్రిక్తులైన శివస్వాములు సదరు వ్యాపారి సంస్థపై దాడిచేయడంతో సంయమనం పాటించి వారిని వారించాల్సిన పోలీసులు ఎటువంటి హెచ్చరికలు లేకుండా లాఠీచార్జీచేశారని, శివస్వాములపై ఈదాడిని హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని శ్రీశైలంలోని వ్యాపార సముదాయాలను అన్యమతస్థుల నుండి విడిపించాలన్నారు.

శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి విరాళం

బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి మరియు నిత్యాన్నదానం కొరకు హైదరాబాద్ చెందిన భక్తులు విరాళం అందించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఈవో కామేశ్వరమ్మ మాట్లాడుతూ కంభం రవి కుమార్ మరియు గీత వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధికి రూ.25వేలు, నిత్యాన్నదానం కొరకు రూ.10,116లు విరాళంగా అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ మేరకు దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి శాలువ, పూలమాలతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలి

కొలిమిగుండ్ల, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో మందా విజయ్ ఆధ్వర్య ంలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అబ్దుల్ కలాం మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ అధ్యక్షులు దస్తగిరి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకన్న, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చు

వెలుగోడు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఎంత లక్ష్యాన్ని అయిన సాధించవచ్చు అని రిటైర్డు ప్రిన్సిపాల్ రంగనాథ శర్మ అన్నారు. సోమవారం వెలుగోడు స్టూడెంట్స్ ఎడు యకేషన్ డెవలప్‌మెంట్ అర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిబిఎం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ విశ్రాంత ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి రాములమ్మ జ్ఞాపకార్థం వెలుగోడు పట్టణం జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు. మండలంలోని వెలుగోడు, రెగడగూడూరు, వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మోడల్ స్కూల్, లిటిల్ ఎంజిల్స్, థెరిసా, జిఎండి పాల్ పాఠశాలకు చెందిన తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మీడియంల నుండి 187 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నేటి పోటీ ప్రపంచంలో అన్ని రకాల కాంపిటేటివ్ (పోటీపరీక్షలకు) సిద్ధం చేయాలని వారు కోరారు. అదేసమయంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడ తమపిల్లల చదువులపై దుష్టిసారించాలన్నారు. ఇంగ్లీషు మీడియంలో ప్రథమస్థానంలో నిలిచిన లిటిల్ ఎంజిల్స్ విద్యార్థి మధు నయన శ్రీకి రూ.3 వేలు, ద్వితీయస్థానం నిలిచిన జిబిఎం పాఠశాల విద్యార్థి దేవి శరణ్య 2 వేలు, తృతీయస్థానం నిలిచిన జిబిఎం విద్యార్థి వి భరత్‌కు రూ.1000లు నగదు బహుమతులను చంద్రశేఖర్‌రెడ్డి తన సతీమణి రాములమ్మ జ్ఞాపకార్థం అందజేశారు. కార్య క్రమంలో పాఠశాల హెచ్ సత్యనారాయణ హేడ్గే,జిబిఎం పాఠశాల కరస్పాండెంట్ మండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, లిటిల్ ఎంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ డా.ఎంఎఫ్ ఇమ్మానియేల్, ఉపాధ్యాయులు మక్బూల్, షకీల్ అహమ్మద్, అనిల్, కారుణ్య, కరస్పాండెంట్ దుర్గయ్య, నూరుల్ అమిన్, మొయినుద్దీన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

ఆలూరు రూరల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: ఆలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 12 అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూ లెటర్లు పంపించినట్లు సీపీడీవో శశికళ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోళగుంద మండలానికి చెందిన అభ్యర్థులకు ఈనెల 28వ తేదిన ఆదోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో, ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి మండలాలకు చెందిన అభ్ యర్థులకు మార్చి 4వ తేదిన పత్తికొండ ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె తెలియజేశారు. ఇంటర్వ్యూ లెటర్లు రానివారు ఆలూరులోని సీడీపీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి...

జడ్పీహెచ్ పాఠశాల హెచ్ఎం నజీర్ అహ్మద్...

హోళగుంద, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: విద్యార్థులు ఇష్టపడి కాకుండా కష్టపడి చదవాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నజీర్ అహ్మద్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలలో 100 ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపును తీసుకురావాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ విద్యార్థులకు సూచించారు.సోమవారం పాఠశాల ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పరీక్షల సమయంలో సెల్ ఫోన్ టీవీలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఏకాగ్రతతో చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు.తద్వారా పాఠశాల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు, ఊరికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తాం

– సర్పంచ్ అరుణాదేవి

ఆలూరు రూరల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: ఆలూరు పట్టణంలో అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ అరుణాదేవి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బెంగుళూరు కిషోర్‌లు అన్నారు. స్థానిక ఇందిరానగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. అయితే కొద్ది సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకుండా సీసీ రోడ్డు మీద సీసీ రోడ్డు వేయడంతో మురుగు నీరు ముందుకు పోకుండా ఎక్కడిక్కడే రోడ్ల మీదకు వస్తుండడంతో వెంటనే స్పందించి సర్పంచ్ అరుణాదేవి సీసీ రోడ్డును డ్రిల్లింగ్ మిషన్‌తో సీసీ రోడ్డును కట్‌చేసి జేసీబీతో వేస్టేజిని క్లీన్ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో కొత్త కాలువల నిర్మాణం చేపడుతుండడంతో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న సమస్యను సర్పంచ్ అరుణాదేవి, బెంగుళూరు కిషోర్‌ల ఆధ్వర ్యంలో ఈ పనులు చేపడుతుండడంతో ఆ కాలనీవాసులు సర్పంచ్ అరుణాదేవికి, గ్రామ పంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సర్పంచ్ అరుణాదేవి మాట్లాడుతూ వేసవి కాలంలో కుళాయిలకు మంచినీరు వదిలినప్పుడు అవసరం మేరకు వాడుకుని నీటిని వృధా చేయకుండా కుళాయిలను బంద్ చేయాలని ఆమె కాలనీవాసులకు సూచించారు. అలాగే కాలనీవాసులు కాలనీలో దోమలు ఎక్కువగా ఉన్నాయని తెలపడంతో దోమలు నివారణ, వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేపట్టారు. సమస్యకు వెంటనే స్పందించినందుకు సర్పంచ్ అరుణాదేవికి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి బెంగుళూరు కిషోర్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం

బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆర్.సి.నాగిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్‌బాబు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా జలకంఠేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

ఆలూరు రూరల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: ఆలూరు పట్టణంలో జలకంఠేశ్వరస్వామి ఆలయంలో 12వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు, బిల్వార్చన, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అలాగే 12వ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుండే ఆలయాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే గౌసిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో కార్తీక శివస్వామి భక్తులు ఆలయంలో జలకంఠేశ్వరస్వామిని దర్శించుకుని శివస్వాములకు కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష గురువులు వెంకటేశ్వరస్వామి, కృష్ణప్పస్వామి, హనుమప్ప స్వామి, వీరేష్, సిద్దేశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ హృదయతుల్లా బియ్యం ప్యాకెట్లు పంపిణి

: శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తులతో అన్నదాన సత్రానికి దాత

ఆత్మకూరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్రగా శ్రీశైలం వెళ్లే భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేసే విదంగా ఆత్మకూరు శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ హృదయతుల్లా ఆద్వర్యంలో 4 బియ్యం ప్యాకెట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ హృదయతుల్లా మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల ఆధ్వర్యంలో శ్రీశైలం పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం మహాపుణ్యమని గుర్తు చేశారు. కుల మతాలకు అతితంగా అన్ని వర్గాల సామాజిక ప్రజలను కలుపుకోని మానవత్వం చాటుకోని అందరికి అన్నదానం చేయడమే మహా భాగ్యమని కొనియడారు. వెంకటాపురం గ్రామంలోని అన్నదాన సత్రంలో బియ్యం ప్యాకెట్లు పంపిణి చేయడంపై హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెంచు రామారావు, ఫణి, రామాంజనేయులు, సాయి, రంగస్వామి, మసాల షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను అకస్మీకంగా తనిఖీ చేసిన ఎంఈవో-2..

–మధ్యాహ్న భోజనంపై సంతృప్తి వ్యక్తం చేసిన అధికారిణి..

కోసిగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : కోసిగిలోని హెచ్‌జి ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారిణి-2 శోభారాణి అకస్మీకంగా తనిఖీ చేసారు..సోమవారం స్థానిక పాఠశాలకు వెళ్లి రికార్డులు,పరిశీలించారు.. అంతకు ముందుగా పిల్లల కోసం వండుతున్న మధ్యాహ్న భోజనంను రుచి చూసారు..పిల్లల కోసం పౌష్టికాహారం చాలా తృప్తికరంగా నాణ్యతగాఉందని, ఇలాగే పోషకాలతో కూడిన భోజనం వడ్డించాలని వంట ఏజేన్సీ వారికి సూచించారు..ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలోని పిల్లలను పోషకాలతోకూడిన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో కొత్త మెనూను అమలు చేసిందన్నారు.. ఈ కొత్త మెనూ ప్రకారమే ప్రతి పాఠశాలలో పిల్లలకు వంటలు వండిపెట్టాలనా్నరు..ఇక భోజనం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా వడ్డించడం జరుగుతోందని తెలిపారు.. హెచ్‌జి ప్రాథమిక పాఠశాలలో పిల్లల కోసం ఆట స్థలంను ఏర్పాటు చేయడంతో పాటు కోసిగి గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి సహకారంతో ఈ పాఠశాలలో మైదానంను చక్కగా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు..మండలంలో ఎక్కడైన మధ్యాహ్న భోజనం విషయంలో సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

గూడూరులో బిసి రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించిన అధికారులు

గూడూరు,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సోమవారం ఎంపిడివో శివ నాగప్రసాద్ ఆధ్వర్యంలో బి.సి రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని మొత్తం 50 యూనిట్లు మంజూరు కాగా వీటి కోసం ఆయా గ్రామాల నుంచి లబ్దిదారులు 380 మంది ధరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన ఇంటర్వ్యూలల్లో మండలంలోని ఆయా బ్యాంకు అధికారులు హాజరై లబ్దిదారులు ధరఖాస్తు చేసుకున్న యునిట్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలోఎంపిడివో నాగప్రసాద్ మాట్లాడుతూ మండలానికి మంజూరైన యూనిట్లుల్లో ఆంధ్ర ప్రగతి బ్యాంకుకు 7 యూనిట్లు,బరోడ బ్యాంకుకు 5,ఎస్‌బిఐకి 12,గూడూరు ఎస్‌బిఐకి 16,కోడుమూరు యూనియన్ బ్యాంకుకు 10 యూనిట్లును కేటాయించామన్నారు. వీటిలో రెండన్నర లక్షలకు ఒక యూనిట్,4లక్షల రూపాయలకు ఒక యూనిట్ ప్రకారం లబ్దిదారులకు రుణ సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు గూడూరు ఆంధ్రప్రగతి బ్యాంకు మేనేజర్ శాంతి, తదితరులు హాజరయ్యారు.

బిసి రుణాల కోసం ఎగబడిన లబ్ధిదారులు

– 68 యూనిట్ల కోసం 1280 ధరఖాస్తులు

– మొదలైన కూటమి పరిపాలన కదలికలు

కోడుమూరు,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ః రాష్ట్రంలో కూటమి పాలనొచ్చి తొమ్మిది నెలల కాలం తరువాత మొదటగా నిరుద్యోగ యువతి,యువకుల ఆర్థికాభివృద్ధిని సాధించే దిశగా 50 శాతం రుణాలు కల్పించే వాటికి శ్రీకారం చుట్టడంతో నియోజకవర్గంలోని ఆయా మండల కేంద్రాలల్లో కూటమి పాలన కదలికలతో.. సందడి నొలకొంది. కోడుమూరు మండలానికి మొత్తం 68 యూనిట్లు మంజూరు కాగా వీటిలో 60 బిసీలకు,ఇబిసిలకు 8 యూనిట్లు మంజూరు అయ్యాయి. వీటి కోసం సోమవారం స్థానిక కోడుమూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూలకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి లబ్దిదారులు భారీగా తరలొచ్చారు. మండలంలోని అన్ని వాణిజ్య బ్యాంకు అధికారులతో ఎంపిడివో ఎ.సి రాముడు లబ్దిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలల్లో ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు 50 శాతం సబ్సిడీ రుణాలను దక్కించుకునేందుకు ఎవ్వరికీ వారు పోటీ పడి బ్యాంకు అధికారులకు పలుకుబడితో సంప్రదింపులు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏది ఎమైన భారీ శాతం సబ్సిడితో కూటమి ప్రభుత్వం బ్యాంకు రుణాలు కల్పిస్తున్నడంతో లబ్దిదారులు ఎగబడ్డారు. రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి బ్యాంకు అధికారుల సూచనల మేరకు రుణాలు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ప్రతి ఒక లబ్దిదారుడు బ్యాంకు రుణాలు మంజూరు కావాలంటే తప్పని సరిగా సివిల్ కోడ్‌తో పాటు ఎంపిక చేసిన యూనిట్ పర్యవేక్షణ,బ్యాంకు షూరిటీలు చూపించే వారికే బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేసే అవకాశాలు ఉన్నాయి.

ముచ్చటగా మూడరోజు పూజలందుకున్న ఉత్సవమూర్తులు

రుద్రవరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : మండలకేంద్రమైన రుద్రవరంలో అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట వేడుకల్లో భాగంగా పల్లకిలో కొలువైన ఉత్సవమూర్తులు జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాదవరదస్వాములు సోమవారం ముచ్చటగా మూడవరోజు భక్తుల పూజలందుకున్నారు. వేడుకల్లో భాగంగా రుద్రవరంలోని వివిధప్రాంతాల్లో ముస్తాబు చేసిన తెలుపులపై కొలువుదీరి ఉత్సవమూర్తులు భక్తుల పూజలు అందుకున్నారు. ఇందులో భాగంగా దళితకాలనీలో ఆయకట్టు మేటీలు, సాధువులకు అన్నప్రసాద వితరణ గావించారు. తిరునాలలో భాగంగా గాజులు, బొమ్మలు, తినుబండారాలు, లంకలాటాలు, జంపింగ్ వంటి వాటితో సందడి నెలకొంది. పార్వేట ఉత్సవాలను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

అమ్మవారికి ఓడిబియ్యం

చాగలమర్రి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త మండలకేంద్

పిల్లల్లో భావోద్వేగాలను గుర్తించి వారికి బోధించాలి

- జ్ఞానజ్యోతి శిక్షణ తరగతుల్లో డిఆర్‌పిల సూచనలు..

కోసిగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పిల్లల భావోద్వేగాలను గుర్తించి వారిని అభివృద్ధి పరుచుట బోధించే విధానాలను సరి చూసుకుని పిల్లల్లో కలిగించేలా ప్రవర్తించాలని జిల్లా రిసోర్సు లునరసయ్య, ఈరన్న, మనోహర్‌లు అన్నారు.. గత ఐదు రోజులుగా అంగన్‌వాడీలకు జరుగుతున్న జ్ఞానజ్యోతి కార్యక్రమాన్ని మండల విద్యాధికారిణి-2నేతృత్వంలో సోమవారం స్థానిక కస్తూరీభాగాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించారు..ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలఅంగన్‌వాడీ కార్యకర్తలు హాజరయ్యారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ-ప్రైమరీ విద్యా వ్యవస్థలో చోటు చేసుకున్న అనేక మార్పులకు అనుగుణంగా విద్యా బోధన జరగాలన్నారు.. పిల్లలు చదివిన దానికి అంతే చూసి నేర్చుకునే అంశాలు చిన్నారుల మదిలో జీవితకాలం గుర్తిండి పోతాయన్నారు..ముఖ్యంగా వాస్తవాలకు ప్రతిరూపాలైన నమూనాలతో చిన్నారులకు విద్యను బోధించాలని అప్పుడే ఆ బోధన ఆసక్తిదాయకంగా ఉంటుందనా న్నారు..పిల్లలకుఅనుకూలమైన బోధన అభ్యాసన సామాగ్రిని రూపొదించటం స్థానికంగా లభించే వనరులను ఉపయోగించి కిట్‌ను తయారు చేయుట బోధన అత్యవసరసామాగ్రి గురించి వివరించి వాటిలోని రకాలు ప్రయోజనాల గురించి వివరించారు..ఇక పాఠశాల సంసిద్ధత గురించి

మాట్లాడుతూ పాఠశాల సంసిద్ధత అనేదిపిల్లలు పాఠశాలకి సులభంగా, విజయవంతంగా మారడానికి సిద్ధంగా ఉన్నారా అనే విషయాన్ని సూచిస్తుందన్నారు.. అలాగే పాఠశాల సంసిద్ధత మూడుకీలక అంశాలను తెలియజేస్తుందని, మొదటిది పాఠశాల కోసం పిల్లల సంసిద్ధత, రెండోది పిల్లల కోసం పాఠశాల యొక్క సంసిద్ధత, మూడోది పాఠశాలకోసం పిల్లల సంసిద్ధతను బలోపేతం చేయడానికి సమాజం అందించే మద్దతుఅని వివరించారు..సరళంగా చెప్పాలంటే భాష, మేధ, సైకోమోటర్,సామాజిక-భోవోద్వేగం వంటి వివిధ డొమైన్లలో, కొన్ని కనీస ప్రాథమిక నైపుణ్యాలు జ్ఞానాన్ని పిల్లలు ప్రదర్శించ గలిగినప్పుడు వారు పాఠశాలకుపాఠ్యాంశాలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పవచ్చు న్నారు.. అనంతరం వివిధ అంశాలపై ఎక్స్‌పోజింగ్ నిర్వహించారు.. ఈ కార్యక్రమంలోఅంగన్‌వాడీ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మిబాయ్, కాత్యాయినీ, తదితరులు పాల్గొనా న్నారు..

త్రాగునీటి సమస్య పరిష్కరించాలి

ఆదోని రూరల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.

ఆదోని మండలంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఆదోని సబ్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే లింగన్న మాట్లాడుతూ మండలంలోని నాగనాతనహళ్లి, ఆనవాళ్లు, కుప్పగల్లు నెవలకల్ ఎస్ ఎస్ ట్యాంకులను, పూర్తిస్థాయి నీటిమట్టంతో నీళ్లు నింపాలని, కుప్పగల్లు మరియు, నౌలేకల్ స్కీమ్ పరిధిలోని గ్రామాలకు అదనపు పైప్ లైన్ వేయాలని, కనీసం రెండు రోజులకోసారి త్రాగునీరు సరఫరా చేయాలని, అలాగే జలజీవన్ మిషన్ ద్వారా అన్ని గ్రామాలకు ఇంటింటికి కొళాయి ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని, చిన్న హరివాణం దగ్గర నిర్మించిన ఎస్ ఎస్ ట్యాంక్ నుండి సంతే కోళ్లూరు పెద్ద హరివాణం గ్రామాలకు పైప్ లైన్ విస్తరించాలని, కుప్పగల్లు ఎస్ఎస్ ట్యాంకు ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరారెడ్డి, రామాంజనేయులు, మండల కమిటీ సభ్యులు అయ్యప్ప, మునిస్వామి, సంతే కోళ్లూరు శాఖ కార్యదర్శి జి పరమేష్, సభ్యులు నాగరాజు గర్జప్ప పాల్గొన్నారు.

సాంకేతిక సదస్సులతో విద్యార్థుల్లో ప్రతిభ పెంపుదల

పాణ్యం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

స్థానిక ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగము ఆధ్వర్యంలో సోమవారం జాతీయ సాంకేతిక సదస్సు ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై చంద్రప్రసాద్ ప్రారంభించారు. సదస్సుకు రాష్ట్రంలోని వేర్వేరు ప్రముఖ కళాశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభా మరియు ఆత్మవిశ్వాసం వృద్ధి పొందుతుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ డి.వి. అశోక్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పలు కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులతో పోటీ పడడం వలన విద్యార్థుల్లో విషయ అవగాహన పెంపొందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్ట ర్ టి.జయచంద్ర ప్రసాద్ అన్నారు. అలాగే విద్యార్థులు అన్ని కళలతో పాటు సాంకేతిక కళలలో కూడా పాల్గొనాలని డాక్టర్ బి.రామిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సదస్సులో దాదాపుగా 750 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సుకన్వీనర్ డాక్టర్ జె. సోఫియా ప్రియదర్శిని, కో కన్వీనర్ డాక్టర్ ఎం.చెన్నకేశవులు విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

జ్ఞానానికి వంతెన సంయుక్త అభ్యాసన.

పాణ్యం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

జ్ఞానానికి సంయుక్త అభ్యాసం వంతెన లాంటిదని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ పివి గోపి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం పాణ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్జీఎం కళాశాల ఆధ్వర్యంలో సెషన్లు, ప్రోత్సాహక సాంకేతిక శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వినూత్నంగా సాంకేతిక విజ్ఞానాన్ని అందించేందుకు ఏ బ్రిడ్జింగ్ నాలెడ్జ్ ఏ కొలాబరేటివ్ లర్నింగ్ ఇంటివేట్ అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు పాఠశాల విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్న లక్ష్యంతో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమ నైపుణ్యాలను పాఠశాల విద్యార్థులతో పంచుకోవడంతో పాఠశాల విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రాథమిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పాఠశాల స్థాయిలోనే అందిపుచ్చుకోవచ్చు అన్నారు. విద్యార్థులతో ప్రాక్టికల్స్ చేయించారు. పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శాంతల, పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులు వెంకట ప్రసాద్, జిలాని భాష, వెంకట శివ పాల్గొన్నారు.

నేషనల్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులు

కోవెలకుంట్ల, పిబ్రవరి 24,ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాల్లో ఉన్న ఇద్దరు విద్యార్థులు డివిష్ణువర్ధన్, టి.తేజలను ప్రధానోపాధ్యాయులు డి.రాజయ్య ఉపాధ్యాయయులు అభినందించారు. కోవెలకుంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 8వ తరగతి విద్యార్థులు 17మంది నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష రాయడము జరిగిందని ప్రధానోపాధ్యాయులు రాజయ్య చెప్పారు.అయితే వారిలో ఇద్దరు విద్యార్థులు విష్ణువర్ధన్, తేజలు ఎంపిక అయ్యారని చెప్పారు. ఈ విద్యార్థులకు వచ్చే ఏడాది విద్యాసంవత్సరము నుండి ఇంటర్‌మీడియట్ వరకు ప్రతి ఏడాది రూ 12000స్కాలర్షిప్ కేంద్ర ప్రభుత్వం నుండి పొందుతారని చెప్పారు. భవిషత్తులో మరెన్నో విజయాలు సాదించాలని ఆకింక్షించారు.

ఘనంగా కామ్రేడ్ కొండారెడ్డి 37వ వర్ధంతి వేడుకలు

కోవెలకుంట్ల, పిబ్రవరి 24,ప్రభాతవార్త

ఉద్యమాల, పోరాటలయోదుడు కామ్రేడ్ కాశిపురము కొండారెడ్డి 37వ వర్ధంతి వేడుకలు కోవెలకుంట్ల పట్టణంలోని కొండారెడ్డి గ్రందాలయంల ఘనంగా నిర్వహించారు. సోమవారము కామ్రేడ్ కాశిపురం కొండారెడ్డి 37వర్ధంతిని సందర్భమును పురస్కరించుకుని ప్రజా సంఘాల నాయకుడు కరీంభాష, రామచంద్రరాజు, రిటైర్డ్ టీచరు వెంకటయ్య సారధ్యంలో కొండారెడ్డి చత్రపటానాకి పూలమాల వేసి నివాల్లు అర్పించి అనంతరము అయన చేసిన పోరాటాలను త్యాగాలను కొనియాడారు.

అక్రమ రేషన్ బియ్యం తరలింపుపై చర్యలు తీసుకోవాలి

నందికొట్కూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: పట్టణ కేంద్రంగా చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి వచ్చే రేషన్ బియ్యం వందల టన్నుల కొద్ది సేకరించి అక్రమంగా తరలిస్తున్నారని దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటి తహాసిల్దార్ మధుసుధాకర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అంధించే రేషన్ బియ్యం కొనరాదని, ఇతర ప్రాంతాలకు తరలించకూడదనే నిభంధనలు చేసినప్పటికి కొంత మంది మాఫియాగా ఏర్పడి ప్రజల వద్ద నుండి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలించి కోట్లు గడిస్తున్న సంభంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.ఇప్పటికైన స్తానిక సంభంధిత అధికారులు స్పంధించి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దినేష్,రమణ,తదితరులు పాల్గొన్నారు.

రూ.1.89కోట్ల పిఎం కిసాన్ నిధులు మంజూరు

- ఏఓ వరప్రసాద్

పెద్దకడుబూరు,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

పెద్దకడుబూరు మండలానికి 3449మంది రైతులకు గాను ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింది రూ.1.89కోట్లు నిధులు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించిన రైతులు తమ ఖాతాల్లో చూసుకోవాలని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో రైతులు తమ రిజిస్టర్ నెంబర్ కేటాయించే ప్రక్రియ కొనసాగుతుందని ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులు ఎవరైనా ఉంటే ఆధార్ లింక్ అయిన ఫోన్,పొలం పాస్‌పుస్తకం,ఆధార్ కార్డులు తీసుకుని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఏఓ పరిశీలించి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది ఇందు,శ్వేత,వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్‌కె నజ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలి

నంద్యాల హాస్పటల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:

ఏపి మున్సిపల్ వర్కర్స్‌యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారి మురళికి అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యాక్షుడు కె.ప్రసాద్,పట్టణ కార్యదర్శి డి.శ్రీనువాసులు, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు రంజిత్ ,ప్రతాప్, ఓబులేషు మాట్లాడుతు మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాల చెల్లింపు పనులు అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకు పూర్తి భాధ్యతలు ఉండాలి, ప్రైవేట్ కంపెనీ ఏజెన్సీలకు వద్దని, మున్సిపల్ పారిశుద్ద కార్మికులను రెగ్యులర్ చేయాలి,పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌లో ఎన్కాస్‌మెంట్ మరియు మూడు డిఏలు సత్వరమే విడుదల చేయాలని వారు కోరారు. ఈ సమస్యలపైన రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24 నుంచి మార్చి 10 వరకు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో చర్చించి పరిష్కారించాలని లేని పక్షంలో ఆంధోళన చేపడుతామని హెచ్చరించారు. చిన్నమ్మ,జయమ్మ,మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో లాభదాయకం

రుద్రవరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని రు ద్రవరం మండల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి, సచివాయ సిబ్బంది తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సోమవారం ఎంసిఎ శివశంకర్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సాగుచేసే పంటలకు రసాయనిక ఎరువులు వాడటం వల్ల పంటదిగుబడి తగ్గడంతో పాటు రైతులు ఆశించిన ఆదాయం రావడం లేదన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించడం ద్వారా రైతులకు లాభదాయకంతో పాటు ఆరోగ్యకరమని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిఎఫ్ వెంకటేశ్వర్లు, ఐసిఆర్‌పిలు సుబ్బరాయుడు, సుభద్ర, ఇసాక్, నరసింహుడు,తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హామాలీల కూలి రేట్ల నిధులను విడుదల చేయాలి

నంద్యాల హాస్పటల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:

సివిల్ సప్లై హామలీల కూలి రేట్లు పెంచి 13 నెలలు అయిన నిధులు విడుదల చేయలేదని వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సివిల్ సప్లై,గోడౌన్ వద్ద సిఐటియూ జిల్లా కార్యదర్వి పి.వెంకటలింగం, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో హామాలీలు ధర్నా చేశారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు కావస్తున్న నేటి వరకు గత ప్రభుత్వం పెంచిన కూలి రేట్లను విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదని 13 నెలలుగా కూలీలు చెల్లించ పోవడం వలన హామాలీల కుకుటంబాలు రోడ్డున పడ్డాయని కావున కూటమి ప్రభుత్వం స్పంధించి వెంటనే చెల్లించాలని వారు కోరారు. గత ఐదు రోజులుగా చేస్తున్న సమ్మె ఈ నెల 28 వరకు జరుగుతుందని అప్పటికి ప్రభుత్వం స్పంధించక పోతే మార్చి ఏడున విజయవాడలోని డి.ఎం.కార్యాలయం ముట్టడిస్తామని, అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా కార్మీకులంతా నిరవధిక సమ్మెకు దిగాల్సి వస్తుందని హామాలీల జీవితాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే సమస్యలను పరిష్కారించాలని వారు కోరారు,

పిల్లలు ఆరోగ్యంగా ఉండే అలవాట్లను నేర్పాలి

: మండల విద్యాధికారి సావిత్రి, సూపర్వైజర్‌ప్రసూన

చిప్పగిరి, ఫిబ్రవరి,24, ప్రభాతవా

పిల్లలు చిన్నతనం నుండే ఆరోగ్యంగా ఉండే అలవాట్లను నేర్పించాలని మండల విద్యాధికారి సావిత్రి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన పేర్కొన్నారు. సోమవారం చిప్పగిరి జడ్పీహెచ్ హైస్కూల్లో ఎఫ్ ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదవరోజు మండలంలోని అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గర్భవతి వేడుక, అన్నప్రాసన, పోషణ వేడుక, ఫ్రీ స్కూల్ యాక్టివిటీస్, ప్రజా ఆరోగ్య కార్యక్రమం అనే ఐదు అంశాలపై తరగతులను నిర్వహించారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి కుటుంబ సభ్యులు ముందుగానే జాగ్రత్తపడి ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చర్యలు, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం అలవాట్లు, పోషణ పెంపకంలో తీసుకోవాల్సిన అంశాలు, ప్రీస్కూల్ యాక్టివిటీస్ లో పిల్లలు ఉత్సాహంతో చదువుపట్ల శ్రద్ధతో నిర్వహించే అంశాలపై వివరించారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసూన ను మండలంలోని అంగన్వాడీ టీచర్లు గర్భవతి వేడుక ను నిర్వహించారు. అలాగే ఆటలు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ కార్యక్రమాలు టీచర్ల ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు భారతి, నాగమణి, జ్ఞానేశ్వరి, తో పాటు మండలంలోనిఅంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు తక్షణమే విడుదల చేయాలని దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్‌కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర భ్రంగా డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి సి మహేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుంచి కూడ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు నవరత్నాల పేరుతో ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించారని ఈసందర భ్రంగా వారు గుర్తుచేశారు. ఇప్పుడు అధికారంలో ఎన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా ఇంతవరకు ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌కి సంబంధించిన నిధులను విడుదల చేయకుండా ఎస్సీ, ఎస్టీలను ఆర్థికంగా నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని వారు ఈసందర్భంగా గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం వచ్చే నిధులను విడుదల చేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో కలిసివచ్చే దళిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో మందులు పంపిణీ

నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి

మహాశివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని జనసేన పార్టీ తరపున సెవెన్‌హిల్స్ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న వైద్యశిబిరానికి ఔషధాలను విరాళంగ అందజేసినట్లు నంద్యాలజనసేన సమన్వయకర్త పిడతలసుధాకర్, సెవెన్‌హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భాగస్వామి జనసేన నాయకులు సుధామోహన్‌రెడ్డిలు తెలిపారు. జనసేనపార్టీ సమాజసేవ, ప్రజాసంక్షేమము లక్ష్యంగా ముందుకు సాగుతున్న సందర్భంలో ఈ వైద్యసేవా కార్యక్రమం ప్రజల ఆరోగ్యసంరక్షణకు ఎంతో తోడ్పడుతుందని పిడతల సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, జనసేన కార్యకర్తలువెంకటేష్, సందీప్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నెట్టేకల్ క్రాస్ రోడ్డును వెడల్పు చేయండి.

ఆదోని ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ క్రాస్ రోడ్డు ను వెడల్పు చేయాలని ఆదోని సబ్ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసిన గ్రామాల నాయకులు రవిశంకర్,నెట్టెకల్ మాజీ సర్పంచ్ ఈరన్న,సాంబగల్ మాజీ సర్పంచ్ బాలరాజు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెట్టేకల్ క్రాస్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ వలన వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని దానివల్ల పక్కనే ఉన్న నెట్టేకల్ క్రాస్ రోడ్డు చిన్నగా ఉండడం ద్వారా ప్రమాదాలు గురయ్యే అవకాశం ఉందని గతంలో కూడా దాదాపుగా 60 కి పైగా వాహనాల ప్రమాదాలు జరిగాయి దాని ఫలితంగా చాలామంది ప్రాణాలు కోల్పోయారు కాబట్టి నెట్టకల్, సాంబగల్, చిన్న పెండేకల్, డి కోటకొండ గ్రామాల నుంచి నిత్యం రాకపోకలు ఆ రోడ్డు మార్గం ద్వారానే ప్రయాణం చేస్తుంటారు కాబట్టి నెట్టేకల్ క్రాస్ రోడ్డును ఎక్కువ వెడల్పుగా పెంచాలని, ఆ గ్రామాల ద్వారా వచ్చే ప్రయాణికుల సురక్షితం గా చూసే బాధ్యత పై దృష్టిపెట్టాలని సబ్ కలెక్టర్ గారిని కోరారు ఈ కార్యక్రమంలో దేవా,ఆరోగ్యప్ప, నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఏపి మోడల్‌స్కూల్‌లో 6వతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

- ప్రిన్సిపాల్ సుజన

పగిడ్యాల, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : పగిడ్యాలలోని ఏపి మోడల్ స్కూల్‌లో 2025-26 విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుజనతెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ 6వ తరగతిలో ప్రవేశం కోరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామనీ, అర్హతకలిగిన 5వతరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 24వతేదీ నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందనీ, దరఖస్తూలు స్వీకరణమార్చి నెల 31వతేదీవరకు ఉంటుందన్నారు. అర్హత ప్రవేశపరీక్ష ఏప్రిల్ 20వతేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓసి, బిసీ విద్యార్థులు రూ. 150లు, ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.75లు రాతపరీక్ష కోసం చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకోవాలనీ, మార్చి 31వతేదీ వరకు దరఖాస్తులు చేసుకొనేఅవకాశం వుందన్నారు వివరాల కోసం స్కూల్ కార్యాలయం సంప్రదించాలనీ స్థానిక మండలంలో 5వతరగతి విద్యార్థలంతా 6వతరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు ఇంగ్లీషుమీడియంలో పూర్తిగా ఉచితంగా విద్యను పొందే బంగారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 2024 ఎస్ఎస్‌సి ఫలితాల్లో మండల టాఫర్‌గా నిలిచారన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. 2024-25 విద్యాసంవత్సరానికి ఎన్ఎంఎంఎం నేషనల్‌మెరిట్ స్కాలర్ షిప్ ఎంపికకావడం జరిగిందన్నారు. కావున 6వతరగతిలో చేరాలనుకొనే విద్యార్థులకు మోడల్ స్కూల్ పగిడ్యాలలో ప్రవేశంపొందేవారు ఉన్నత భవిషత్తునిర్మాణం చేసుకొన్నట్లైఅనీ అన్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రిన్సిపాల్ సుజన కోరారు.

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.

: పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.
: అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి. :ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

ఆదోని, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలం లోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన

సమస్యలు కొన్ని. : 1. ఎమ్మిగనూరు మండలం మల్కాపురం గ్రామానికి చెందిన లక్ష్మీకాంతరెడ్డి సంబంధించి సర్వేనెంబర్ 69 పైకి 8.39 ఎకరాల భూమి కలదు ప్రస్తుతం సదరు భూమి ఎల్ పి ఎం నంబర్ తప్పుగా నమోదు చేశారు. దయతో విచారణ చేసి సరైన నెంబర్ నమోదు చేయవలసి నదిగా అర్జీ సమర్పించుకున్నారు. 2. ఆదోని పట్టణం 38వ వార్డు నందు నిర్మాణం అవుతున్న డ్రైనేజీ పనులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి కాలనీలో ఉన్న డ్రైనేజ్ కాలువ సమస్యను తీర్చాలని 38వ వార్డు కాలనీ సభ్యులు అర్జీ సమర్పించుకున్నారు. 3. మంత్రాలయం మండలం సింగరాజున హళ్లి గ్రామానికి చెందిన రాజు సంబంధించి సర్వేనెంబర్ 75/ఏ3సి నందు రెండు ఎకరాల విస్తీర్ణం గల భూమి ఉన్నది. ప్రస్తుతం సదరు భూమి రీ సర్వే చేసిన అనంతరం 1.87 ఎకరాల మాత్రమే ఆన్లైన్ నందు చూపిస్తున్నది. మిగిలిన 13 సెంట్ల భూమిని కూడా విచారణ చేసి ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించు కున్నారు. 4. ఆదోని మండలం కుప్పగల్ గ్రామానికి చెందిన సయ్యద్ అహ్మద్ సంబంధించి సర్వేనెంబర్ 144/1 నందు 3.66 ఎకరాల భూమి ఉండగా ప్రస్తుతం సదరు భూమి ఆన్లైన్ నందు నమోదు కాలేదు దయతో విచారణ చేసి నా యొక్క పేరును ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డిఎల్పిఓ నూర్జహాన్, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, ఉప తాసిల్దార్లు గుండాల నాయక్, వలి భాష, తదితరులు పాల్గొన్నారు.

అయ్యా మా కాలనీని.. పట్టించుకోండి

ఆలూరు రూరల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: ఆలూరు పట్టణం కోటవీధిలో గల ఊరు వాకిలి వద్ద రోడ్డు పై మురుగు నీరు ప్రవహిస్తుండడంతో ఆ కాలనీవాసులు ఆ రహదారిలో నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఈ వీధిలో శివాలయం, సుంకులమ్మ అవ్వ, ఆంజనేయస్వామి, వీరభద్రస్వామి దేవాలయం, చెన్నకేశవ స్వామి దేవాలయం, దర్గాలు ఉన్నాయి. కాగా ఆలయాలను, దర్గాలను దర్శించుకునేందుకు వచ్చే భక్తులు ఆ మురుగు నీటిని తొక్కుకుంటూ దైవ దర్శనానికి వెళ్లాల్సి రావడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. అంతే కాకుండా ఈనెల 26వ జరిగే మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఆలూరు పట్టణ ప్రజలందరూ ఇదే రహదారిలో నడుచుకుంటూ దైవ దర్శనానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. కాగా సోమవారం దాదాపుగా 60 మంది శివస్వాములు ఇరుముడి కట్టుకుని శ్రీశైలానికి బయలుదేరాల్సి ఉంది. అయితే దేవాలయాలన్ని ఈ ప్రాంతంలోనే ఉండడంతో వారు స్వామి వారి సన్నిధిలో ఇరుముడి ధరించాల్సి ఉండడంతో దేవాలయానికి వెళ్లే ఆ రహదారిలో మురుగు నీరు రోడ్డు పై ప్రవహిస్తుండడంతో శివస్వాములు వారి బంధుమిత్రులు అసహనం వ్యక్తం చేసు్తన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మహాశివరాత్రి పండుగ లోపైనా ఆ రహదారిలో ఉన్న మురుగు నీటిని తొలగించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆ కాలనీవాసులతోపాటు భక్తులు కోరుతున్నారు.

బెల్లం ఊట ధ్వంసం

నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : పట్టణంలోని నీలిషికారి కాలనీలో దాడులు నిర్వహించి 150 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ ఎస్ఎండి. జఫ్రుల్లా తెలిపారు. తరతరాలుగా సారా తయారీనే నమ్ముకుని జీవిస్తున్న నీలిషికారీల్లో మార్పు తెచ్చేందుకు తాము వారికి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా కాలనీలో నవోదయం 2.ఓ కార్యక్రమంలో భాగంగా నాటుసారా తయారీ వల్ల తలెత్తే సమస్యలను వివరిస్తూ ర్యాలీ సైతం నిర్వహించామన్నారు. సారా తయారు చేయడం పూర్తిగా మానివేయాలని, నీలిషికారీలు వారి పిల్లలను బాగా చదివించాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఉద్యోగులు కుమారి పద్మనాభం, సంధ్యారాణి పాల్గొన్నారు.

మార్చి 1 నుండి ఇంటర్ పరీక్షలు

పాములపాడు (రూరల్) ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః మార్చి 1 నుంచి 15వ తేది వరకు ఇంటర్పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు మార్చి 1 నుండి 15వ తేది వరకు జరుగుతాయని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, ఎల క్ట్రానిక్ వాచి, సెల్ఫోన్లు తీసుకురాకూడదన్నారు. పరీక్ష సమయానికి ముందుగానే ఉండాలని ఒకనిమిషం అలస్యంగా వచ్చిన పరీక్ష హాల్లోకి అనుమతించబడదన్నారు. విద్యార్థులు 9 గంటల లోపు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎగ్జామ్ సెంటర్కు చేరుకోవాలని తెలిపారు. చీఫ్గా వెంకటేశ్వర్లు, డిపార్టుమెంట్ అధికారిగా రాఘవేంద్రలను నియమించినట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 270 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. కస్తూరిబాగాంధీ విద్యాలయ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జంబ్లింగ్ పద్ధతిలో పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

నిజాలను నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

– మన టిడిపి సోషల్ మీడియా టీంను అభినందించిన రాఘవేంద్రరెడ్డి

పెద్దకడుబూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త కూటమి ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. సోమవారం పెద్దకడుబూరు మండలానికి సంబంధించిన మన టిడిపి సోషల్ మీడియా టీంను తన నివాసంలో అభినందించారు. టిడిపి కేంద్ర కార్యాలయం నుండి మన టిడిపి యాప్లో యాక్టివ్గా పనిచేసిన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు నాగమ్మ గారి హనుమంతరెడ్డి, మీసేవా ఆంజనేయులు, జాలవాడి గ్రామానికి చెందిన టిడికప కార్యకర్తలు వెంకన్న, శ్రీనివాసులకు టిడిపి కేంద్ర కార్యాలయం నుండి పంపిన ప్రశంసపత్రాలు, టిడిపి పార్టీ జెండా నమూనాలను రాఘవేంద్రరెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలల్లోనే రాష్ట్ర ప్రజలకు అనేక మంచి కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని ప్రతిపక్ష పార్టీ నాయకులు చేసే విమర్శలను, కూటమి ప్రభుత్వంపై జరుగుతున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత టిడిపి సోషల్ మీడియా టీంపై ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని టిడిపి నాయకులు, కార్యకర్తలను కోరారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్యాయత్నం

నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి భార్య కాపురానికి రాలేదని మనస్తాపానికి గురై భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నంద్యాల జిల్లా మండలకేంద్రమైన వెలుగోడులోని గాంధీనగర్కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. భార్య కాపురానికి రాకపోవడంతో గాంధీనగర్ కాలనీకి చెందిన వజీర్ పోలీస్స్టేషన్, స్పందనలో ఫిర్యాదు చేశారు. అయితే తనకు ఎక్కడికి వెళ్లినా న్యాయం జరుగలేదని తొమ్మిదినెలలుగా భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురైన వజీద్ ఎలుకల మందుసేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తండ్రి షేక్బాష తెలిపారు. ఎలుకల మందుసేవించిన వజీద్ను వెలుగోడు నుంచి చికిత్స నిమిత్తం వెంటనే వెలుగోడు నుంచి నంద్యాల సర్వజన వైద్యశాలకు తరలించారు.

యాగంటి శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మండల అధికారులు ఎంపిడివో బి.వి.రమణయ్య, తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి, ఆలయ ఈవో బి.చంద్రుడు, సీఐ ప్రవీణ్ కుమార్, ఈవోఆర్డీ సతీష్ కుమార్రెడ్డి, యాగంటిపల్లె గ్రామ ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డిలు కలిసి సోమవారం పరిశీలించారు. ఇందులో భాగంగా భక్తుల క్యూలైన్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లను, బాత్రూమ్లు, మరుగుదొడ్లను, ఇతరత్రా కార్యక్రమాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్రెడ్డి సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో చుట్టుపక్కల జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి, పక్క రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో

పాల్గొనున్నారని స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలియజేశారు. అలాగే ఈనెల 25వ తేది నుంచి మార్చి 1వ తేది వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ల స్వయం ఉపాధికి రాయితీ రుణాలకు రూ 2.43కోట్లు విడుదల

నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తప్రతినిధి రాష్ట్రంలోని క్రిస్టియన్ మైనార్టి ఫైనాన్సు కార్పరేషన్ అధ్వర్యంలో అర్హత కలిగిన అబ్దిదారులకు అమలు చేస్తునక్న స్వయం ఉపాదిపథకాలకు రుణ రాయితీకింద రూ 2.43కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ, ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్యండి ఫరూక్ చెప్పారు. 2024-2025కు అర్థిక సంవత్సరాలనికి గాను క్రిస్టియన్ మైనార్టి ఫైనాన్సు కార్పరేషన్ ద్వారా రూ 4.46కోట్లతో స్వయం ఉపాది ప్రణాళిక అమలు జేయడానికి నిర్ణయించడము జరిగిందన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ 2.43కోట్లు రాయితీ కింద మిగడతా రూ 2.43కోట్లు బ్యాంకుల ద్వారా రుణం రూపములో పంఇపినీ చేయడము జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని మైనార్టిల సంక్షేమానికి కూటిమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇచ్చిన హామీలన్నిటిని నేరవేర్చడమే లక్ష్యంగా సవక్షేమ, అబివృద్ధి ప్రణాళిక అమలు చేయడము జరుగుతుందని చెప్పారు.

ప్రేమ వివాహం చేసుకున్నాం..

: ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ప్రేమ వివాహం చేసుకున్నాం ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని కర్నూలు జిల్లా మామిడాలపాడు గ్రామానికి చెందిన సుమన్, పొలకల గ్రామానికి చెందిన భారతి సోమవారం హైదరాబాదులో పోలీసులను కోరారు. హైదరాబాద్ ఆర్య సమాజ్ లో ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం వారు ఓ వీడియో విడుదల చేశారు. తమ కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ కర్నూల్ జిల్లా డి.ఎస్.పి ని కలసి తాము 9ఏళ్లుగా ప్రేమించుకుని వివాహం చేసుకున్నట్లు తెలిపారు. కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ తాలూకా పోలీస్ లు ఆశ్రమం కల్పించారు. కల్పించడం జరిగింది

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

– నగర పాలక అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ

కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః ప్రజాసమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్జీవి కృష్ణ అన్నారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి 13 ఆర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చిన ఆర్జీల్లో కొన్ని 15వ వార్డు బుధవారపేట నగరపాలక ప్రాథమిక పాఠశాలను అద్దె భవనంలో పైగా పై అంతస్థులో కాకుండా పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించాలని జై భీమ్ దళిత వికాస సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి హరికృష్ణ తదితరులు విన్నవించారు. తమకు టీడ్కో గృహాలు కేటాయించాలని మరిమయ్య, పి సుస్మా, ఎం దేవమ్మ తదితరులు విన్నవించారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మునియప్ప, నాగరాజు, రాజు, మద్దిలేటి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్ చిన్నరాముడు, ఆరోగ్యశాఖ అధికారి విశ్వేశ్వర్రెడ్డి, సిటి ప్లానర్ ప్రదిప్కుమార్, ఎంతలు శేషసాయి, సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా చెన్నకేశవస్వామి ఆలయ ఐదవ వార్షిక మహోత్సవాలు

– సంస్కృతి సంప్రదాయాలకుఅద్దం పట్టిన వృషభరాజముల బలప్రదర్శ పోటీలు ఘనంగా హోమం, కళ్యాణం

నంద్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి నంద్యాల మండలం పుసులూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకలతో గ్రామం అధ్యాత్మికతకు నిలయంగా మారింది. హోమం, చెన్నకేశవస్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం భారీగా హాజరైన భక్తులు, గ్రామస్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పుసులూరు గ్రామప్రజలంతా వేడుకల్లో పాల్గొని భక్తిని చాటారు. వేడుకలకు హాజరైన వారందరికి అన్నప్రసాద వితరణ చేశారు. ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వృషభరాజముల బలప్రదర్శన పోటీలు నిర్వహించారు. విజేతలకు మొదటిబహుమతి క్రింద కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండేదస్తగిరి రూ.20,116, భవనాశి హరిప్రసాద్ తరపున రూ.15,116, చిలూకలూరి రవిబాబు తరపున రూ.10,116లు ప్రకటించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుసులూరు గ్రామ మాజీ సర్పంచ్ భవనాశిపుల్లయ్య, నెమలయ్య, అయ్యలూరయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో ఐపి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి

కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో సోమవారం ఐపి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు అన్నారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్కు అత్యంత ఖరీదైన వైద్యపరికరాలు వచ్చాయని మరికొన్ని త్వరలో రానున్నాయన్నారు. అత్యవసర క్యాన్సర్ వైద్యవిభాగపు సేవలు ప్రస్తుతానికి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నుండి జరుగుతాయన్నారు. రోగులకు సేవలు అందించడానికి మేం ముందుంటామని క్యాన్సర్సర్జరీలకు దశలవారిగా వైద్యసేవలు ప్రారంభిస్తామంటున్నారు. త్వరలో ఆసుపత్రికి సిమెన్స్ కంపెనీకి సంబంధించిన అత్యాధునిక సిటి స్కానింగ్ మిషన్ అందుబాటులోకి వస్తుందన్నారు. దీని ద్వారా పేషెంట్లకు మెరుగైన వైద్యసేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా.సి ఎస్ కె ప్రకాష్, సిఎస్ఆర్ఎంఓ డా.హేమనళిని, క్యాన్సర్ విభాగపు వైద్యులు డా.ఉమామహేశ్వర్రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.కిరణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలైన ఉత్పత్తులు

బనగానపల్లె, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణ శివార్లలో ఉన్న యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం నందు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా 19వ విడత నగదు బదిలీ యొక్క వెబ్ కాస్టింగ్ కార్యక్రమం సీనియర్ శాస్త్రవేత్త అండ్ హెడ్ ఇన్చార్జ్ రమణయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా 11కోట్ల మంది పథకం ద్వారా లబ్దిపొందారని తెలియజేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రసాయనరహిత వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. అందులో భాగంగా పెద్ద మొత్తం ప్రకృతి వ్యవసాయానికి నిధులు కేటాయించి నట్లు ఆయన తెలిపారు. రైతులందరూ ఎరువులు, పురుగుల మందుల పరిధి మేరకు వాటి ఖర్చుతోపాటు నేల మరియు మానవళి ఆరోగ్యం కాపాడాలని సూచించారు. ఇందులో భాగంగా కేవీకే నందు ప్రకృతి వ్యవసాయం లాభసాటిగా మార్చడానికి మరియు మార్కెట్ అవకాశాల పై ఇష్టగోష్టి నిర్వహించారు. అలాగే నరేంద్రారెడ్డి, నంద్యాల డీపీఎం నరేంద్ర కుమార్రెడ్డి వారు పాల్గొని ప్రస్తుతం జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ పరిస్థితులను వివరించారు. అనంతరం విత్తనోత్పత్తి రైతును, ప్రకృతి వ్యవసాయ రైతును, చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులను చేస్తున్న రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, లక్ష్మిప్రియ, రవిగౌడ్, కృష్ణమూర్తి, ఆదినారాయణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళా రైతు లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

సిబెళగల్, ఫిబ్రవరి24, ప్రభాతవార్త: సిబెళగల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల బీసీ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్, కాపు దరఖాస్తుదారులకు నేడు మంగళవారం ఉదయం 10.30గంటలకు మండల పరిషత్ కార్యాలయం నందు దరఖాస్తుదారులకు బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు మరియు జాయింట్ ఐడెంటిఫికేషన్ నిర్వహించనున్నట్లు ఎంపిడివో ఎం.రాణెమ్మ సోమవారం తెలిపారు. కావునా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కుల ధృవీకరన పత్రం, బ్యాంకు పాస్బుక్, ఆన్లైన్ దరఖాస్తు ఫారమ్, ఆధార్ కార్డు, రేషన్కార్డు ఒరిజినల్తోపాటు, ఒక జిరాక్స్ సెట్తో హాజరుకావాలని ఆమె తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరుకాని అభ్యర్థులను ఎంపిక చేయరని ఆమె తెలిపారు.

సబ్ జైల్ను తనిఖీ చేసిన జడ్జి

నందికొట్కూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: పట్టణంలోని సబ్జైల్ ను ఏపి లీగల్ సర్వీస్ అథారిటి వారి ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి కర్నూలు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా జడ్జి ముద్దాయిలతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముద్దాయిలలో ఎవరైన లాయర్ను పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్న వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. 60 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఎంత మంది ఉన్నారని ప్రశ్నించగా ఎవరులేరని సబ్జైల్ అధికారులు తెలిపారు. అలాగే ముద్దాయిలకు అంధిస్తున్న ఆహారాన్ని పరిశీలించి మెను ప్రకారం పెడుతున్నారా, మీకు అన్ని సౌకర్యాలు భాగున్నాయా, ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జడ్జి తెలిపారు. ముద్దాయిలు ఇచ్చిన సమాచారంతో జడ్జి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

జనాభాకు తగ్గట్టుగా రోడ్లు ఏర్పాటు చేయాలి.

: టిడిపి మాజీ ఇంచార్జ్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసి కృష్ణమ్మ.

ఆదోని ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఆదోని పట్టణంలో జనాభాను బట్టి రోడ్లు ఏర్పాటు చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమవారం మున్సిపల్ కమిషనర్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదోనిలో మునిసిపాలిటీ ఏర్పాటై 74 సంవత్సరాలు అయిందని అతి పురాతనమైన మున్సిపాలిటీ లో అప్పటి జనాభా అనుగుణంగా రోడ్లను ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఉన్న జనాభానుగుణంగా రోడ్లు ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా రహదారులపై అనేక ప్రమాదాలు జరగడం చాలా బాధాకరం ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ఎన్ ఎక్స్ 167 జాతీయ రహదారిని వెడల్పు టౌన్ ప్లానింగ్ కోరారు ఆదోనిలో ప్రజలు రోడ్డు ప్రమాదం నుండి తప్పించాలని వినతి పత్రాన్ని విన్నవించుకున్నారు

సబ్సిడీ రుణాలు పొందేందుకు ఇంటర్వ్యూలు

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలు పొందేందుకు కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు సబ్సిడీ రుణాలకై అభ్యర్థులు హాజరయ్యారు. వివిధ బ్యాంకుల నుండి బ్యాంక్ అఫ్ బరోడా, ఏపీజిబి పర్లా, ఐసిసిఐ చిన్నటేకూరు, ఐఒసి బ్యాంకు పెద్దపాడు మొదలైన బ్యాంకర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈఇంటర్వ్యూలకు భారీ ఎత్తున అర్జీదారులు హాజరయ్యారు. 230 మందికిపైగా సబ్సిడి రుణాలు పొందేందుకు హాజరయినట్లు కల్లూరు ఎంపీడిఓ నాగశేషాచలరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో బ్యాంకర్లతో పాటు ఎంపీడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.